ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 36.5
కనిష్ఠం 25.0

ANDHRAJYOTHY

సూర్యాపేట

7 | గురువారం 13 జూన్ 2024

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుత	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	504.70 (122.8483)	నిల్	800
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	637.30 (2.57)	321	84
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	100 (0.76)	నిల్	నిల్

చికెన్ ధరలు | లైవ్ :రూ. 160 | డ్రెస్ :రూ.230 | స్కిన్‌లెస్ : రూ.250

గోపాలమిత్రలే దిక్కు

సిబ్బంది కొరతతో పశువైద్యశాఖలో ఇబ్బంది



భానుపురి, జూన్ 12 : జిల్లాలో సిబ్బంది, మందుల కొరతతో పశువైద్యం సకాలంలో అందడం లేదు. వెరసి గ్రామీణ ప్రాంతాల్లో గోపాలమిత్రలే వైద్యం అందిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో గోపాలమిత్రల పెత్తనం రైతులపై పెరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా మందుల కూడా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా అటెండర్లు లేనిచోట వైద్యశాల తెరుచుకునే పరిస్థితి లేదు. సీజనల్ వారీగా వచ్చే వ్యాధులకు మాత్రమే టీకాలు వేయడానికి వైద్యులు పల్లెల్లో కనిపిస్తున్నారే తప్ప మిగతా సమయాల్లో కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

అన్ని స్థాయిల్లోనూ ఖాళీలే

పశువైద్యశాఖలో అన్నిస్థాయిల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. 23 మండలాలకు 41 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, 36 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా ఐదుగురు వైద్యుల అవసరం ఉంది. 50 అటెండర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పారాస్టాఫ్ 24 మంది, లైవ్‌స్టాఫ్ సిబ్బంది పోస్టులు 20 ఖాళీ ఉన్నాయి. సిబ్బంది కొరతతో ఉన్న సిబ్బందిపై అదనపు పనిభారం పడుతోంది. కొన్నిచోట్ల కొత్తభవనాలు ఉండగా మరికొన్ని చోట్ల శిథిలావస్థకు చేరాయి. అయితే మారుమూల గ్రామీణ వైద్యశాలలకు వైద్యులు వెళ్లడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రానికి దూరంలో ఉన్న మండలాల్లో పశువైద్యం సక్రమంగా అందడం లేదు. తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో వైద్యం కుంటుపడుతోందని విమర్శలు ఉన్నాయి. ఆత్మకూర్(ఎస్) మండలంలోని తండాలకు పశువైద్యులు సక్రమంగా వెళ్లడం లేదని, సమయపాలనను పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పెన్‌పహాడ్ మండలాల్లోని పశువైద్యశాలల్లో రైతులకు కావల్సిన మౌలిక సదుపాయాలు లేవు. జిల్లా కేంద్రంలోని పశువైద్యశాలలో రోజూ పదుల సంఖ్యలోనే పశువులు, కుక్కలు, మేకలను తీసుకువస్తుంటారు. మందులు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. వైద్యశాలలో ఒకటి, రెండు మందులను ఇస్తున్నారు. మందులు రావడం లేదని రైతులకు చిట్టీల మీద రాసి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. సూర్యాపేట, చివ్వెంల మండలాల్లో గ్రామాల్లోకి వెళ్లి వైద్యసేవలు అందించడం లేదు.

శాఖ సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది

పశువైద్యశాఖలో సిబ్బంది కొరత ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్యాన్ని గోపాలమిత్రలు అందిస్తున్నారు. అటెండర్లు లేని చోట కాస్త ఇబ్బంది ఎక్కువగా ఉంటోంది. ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానే ఉన్నాం.

- కుమారస్వామి, జిల్లా పశువైద్యాధికారి .



ఇందిరా వనప్రభకు సర్వం సిద్ధం

జిల్లాలో ఈ ఏడాది ఇందిరావనప్రభ(గతంలో హరితహారం) పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సీజన్‌కు ముందుగానే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇప్పటికే నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను లక్ష్యాలకు అనుగుణంగా పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఈ సీజన్‌లో 53 లక్షలకు పైగా వివిధ రకాల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇందుకోసం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 465 నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టారు.

- సూర్యాపేట (కలెక్టరేట్)

- అటవీశాతం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు
- ఈ ఏడాది 53 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక
- నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేసిన అధికారులు

రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచేందుకు అప్పటి ప్రభుత్వం 2015లో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని పాలకవర్గాలకు లక్ష్యాలను కూడా నిర్దేశించింది. ఈ మేరకు మొక్కల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టింది. మొక్కలను పెంచి, నిర్దేశిత ప్రాంతాల పరిధిలో వాటిని పంపిణీ చేసి వానాకాలం ప్రారంభం కాగానే అధికార యంత్రాంగం నాటించేది. అయితే గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హరితహారం పథకాన్ని ఇందిరావనప్రభగా పేరు మార్చింది. అయితే ఈ ఏడాది వానాకాలం ప్రారంభంకావడంతో మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 53 లక్షలకు పైగా వివిధ రకాల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పెంచిన మొక్కలను జాగ్రత్తగా నాటాలని సూచించారు. ఈసారి మరింత పకడ్బందీగా మొక్కలను నాటి సంరక్షించడానికి చర్యలు తీసుకున్నారు. గతంలో హరితహారం కింద నాటిన మొక్కలు ఆశాజనకంగా పెరగకపోవడంతో అధికారులు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టనున్నారు. మొక్కల సంరక్షణ పక్కాగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. గ్రామాల్లోని నర్సరీల్లో పెంచిన మొక్కలను కావాల్సిన ప్రాంతాలకు తరలించి నాటించడానికి వివిధ శాఖల అధికారులు ప్రణాళికలను తయారు చేస్తున్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో..

జిల్లాలో ఇందిరావనప్రభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక, యువజన సంఘాలు, ప్రజల సహకారంతో వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చెరువు గట్లపై, ఖాళీ స్థలాల్లో ఈత, ఖర్జూర మొక్కలను నాటనున్నారు. వ్యవసాయ భూముల్లో, గట్ల పైన టేకు, సుబాబుల్, యూకలిప్టస్ వంటి మొక్కలను నాటనున్నారు. ఖాళీ స్థలాలు, గ్రామీణ రోడ్లు, రహదారులకు ఇరువైపులా వేప, కానుగ మొక్కలను నాటుతారు.

జిల్లాలో 465 నర్సరీల్లో మొక్కల పెంపకం

జిల్లా వ్యాప్తంగా 53 లక్షలకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆ మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో 60 నర్సరీలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 405 నర్సరీల్లో ఇప్పటికే మొక్కలను పెంచుతున్నారు. జిల్లాలో ప్రతీ కుటుంబానికి ఆరు మొక్కలను పంపిణీ చేయాలని భావిస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆరు పండ్ల మొక్కలు(జామ, నిమ్మ, మునగ, ఉసిరి, సీతాఫలం, అల్లనేరేడు) పంపిణీ చేయడం కోసం యంత్రాంగం కార్యాచరణ చేస్తోంది.



త్వరలో హరితహారం ప్రారంభిస్తాం

జిల్లాలో త్వరలో ఇందిరావనప్రభ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన ప్రకారం మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాం. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కేవలం ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. అటవీ శాతం పెరిగితేనే పర్యావరణాన్ని పరిరక్షించే అవకాశం ఉంటుంది.

- ఎస్ వెంకటరావు, కలెక్టర్



శాఖల వారీగా లక్ష్యాల కేటాయింపులు

శాఖలు	లక్ష్యం(లక్షల్లో)
అటవీ	6.00
జిల్లా గ్రామీణాభివృద్ధి	25.00
విద్యా	0.60
రోడ్లు, భవనాల	0.60
రవాణా	0.06
పంచాయతీరాజ్	1.00
ఇరిగేషన్	4.32
వ్యవసాయ	3.00
ఎక్సైజ్	0.70
మునిసిపాలిటీ	10.00
వైద్య, ఆరోగ్య	0.30
పోలీసు	0.30
పరిశ్రమల	0.60
ఉద్యాన	0.30
దేవాదాయ	0.60
సాంఘిక, సంక్షేమ	0.10
ఎస్టీ సంక్షేమం	0.10
ఎస్సీ సంక్షేమం	0.10
బీసీ సంక్షేమం	0.060
మైనార్టీ సంక్షేమం	0.10
పశుసంవర్ధక	0.10
మార్కెటింగ్	0.30
ఆర్టీసీ	0.010

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య: కలెక్టర్



మునగాలలో బడిబాట ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరావు

మునగాల, జూన్ 12 : ప్రస్తుతం దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లోని వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో చదివిన విద్యార్థులేనని కలెక్టర్ ఎస్ వెంకటరావు అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందునరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ దేశిరెడ్డి, ఎంఈవో సలీం, తహసీల్దార్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే

మోతె: ప్రభుత్వ పాఠశాల్లోనే చదువుకుని, తాను ఈ స్థాయికి వచ్చానని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అన్నారు. మండలంలోని నామవరం ఉన్నత పాఠశాలలో బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యావసతులు ఉండాలనే లక్ష్యంతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా రూ.లక్షలతో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పిస్తోందని అదనపు కలెక్టర్ అన్నారు. వసతుల ఏర్పాటుతో పాటు ప్రహరీ నిర్మాణం పూర్తిస్థాయిలో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. మొక్కల పెంపకంలో చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి సీతారాం, ఎంఈవో గోపాల్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో హరిసింగ్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు బీఎల్ఎన్ చారి, జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, ఎంపీటీసీ దైద పున్నమ్మ పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

సూర్యాపేటఅర్బన్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసి మాట్లాడారు. 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లా ఆరో స్థానంలో నిలిచిందన్నారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్డీవో వేణుమాధవ్, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఏడీ శైలజ, హెచ్ఎం పద్మ, జడ్పీటీసీ జీడి భిక్షం, వైస్‌చైర్మన్ పుట్ట కిశోర్ పాల్గొన్నారు.

మొదటి రోజు 32 శాతం హాజరు

అట్టహాసంగా ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం

సూర్యాపేట అర్బన్, జూన్ 12: అట్టహాసంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఆయా విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం తలపించేలా అట్టహాసంగా ప్రారంభించారు. అన్నిపాఠశాలల్లో మొదటిరోజే విద్యార్థులకు ఒక జత యూనిఫాం, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. మొదటి రోజు పాఠశాలలకు విద్యార్థులు కొంత రాకపోవడంతో హాజరుశాతం తగ్గింది. 53,000 మంది విద్యార్థులకు 17,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 32 శాతం హాజరయ్యారు. 875 పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం అందజేశారు.



సూర్యాపేటలోని ప్రభుత్వ పాఠశాలకు మొదటి రోజు హాజరైన విద్యార్థులు

లక్ష్యాలను ఎంచుకుని ఉన్నతంగా చదవాలి



లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట అర్బన్, జూన్ 12 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని ఉన్నతంగా చదవాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో లాటరీ పద్ధతిలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద 2024-25 విద్యాసంవత్సరానికి విద్యార్థులను ఎంపిక చేశారు. రాష్ట్ర గిరిజన, సంక్షేమ శాఖ 3, 5, 8 తరగతులకు జిల్లాకు 31 సీట్లు కేటాయించిందని తెలిపారు. 3వ తరగతికి సంబంధించి 110 దరఖాస్తులు, 5వ తరగతికి 126, 8వ తరగతికి 94 దరఖాస్తులు మొత్తం 330 వచ్చాయన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే లాటరీ పద్ధతిలో 3వ తరగతికి 16, 5వ తరగతికి 8మంది, 8వ తరగతికి ఏడుగురు మొత్తంగా 31 మందిని ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన శాఖ అధికారి కే శంకర్, సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, పార్థసారథి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అధికారులు పాటుపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దీపిక

తుంగతుర్తి, జూన్ 12 : అభివృద్ధి కోసం అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిందని, త్వరలో ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుందని, ఇవి చివరి సమావేశాలన్నారు. తాను ఈ ఐదేళ్లలో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదులు, రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి పరికరాలను అందజేశానన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా తాగునీటి విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలన్నారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై జడ్పీ చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమావేశానికి రాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపీడీవో శేషకుమార్‌కు ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారుల నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషకుమార్, ఎంపీవో భీంసింగ్, ఎంఈవో బోయిని లింగయ్య, అధికారులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డీసీసీబీ పాలకవర్గం సమావేశం వాయిదా

నల్లగొండ, జూన్ 12 : ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గ సమావేశం వాయిదాపడింది. బుధవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని కేంద్ర కార్యాలయంలో చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ కోరం లేకపోవడంతో వాయిదా వేశారు. చైర్మన్‌పై డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 28న అవిశ్వాస నోటీస్‌పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 14మంది డైరెక్టర్లు కర్ణాటక రాష్ట్రానికి క్యాంపునకు తరలివెళ్లారు. పాలకవర్గ సమావేశానికి చైర్మన్‌తో పాటు మరో ముగ్గురు మాత్రమే హాజరవడంతో అధికారులు వాయిదా వేశారు.

అవిశ్వాసం సమయంలో డీసీసీబీ సమీక్షలా?

ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ)లో రెండు రోజులుగా చైర్మన్ మీటింగ్‌లు ఏర్పాటుచేయడంపై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టిన పలువురు డైరెక్టర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సబ్‌కమిటీలు, బుధవారం ఎంసీ మీటింగ్‌లు ఏవిధంగా ఏర్పాటుచేశారని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయంపై ఫోన్‌లో మాట్లాడుతూ మొత్తం 14మంది డైరెక్టర్లం అవిశ్వాస తీర్మాన నోటీసులపై సంతకాలు పెట్టి డీసీవోకు అందజేసిన అనంతరం చైర్మన్ మహేందర్‌రెడ్డి సమావేశాలు నిర్వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ఈ సమావేశాలపై కలెక్టర్‌కు, డీసీవోకు, రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. వైస్ చైర్మన్‌తో పాటు మరో 14మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టిన సమయంలో కోరం లేదని తెలిసినా సమావేశాన్ని ముందుగానే వాయిదా వేయకుండా కార్యాలయానికి వచ్చి బుధవారం కోరంలేదని వాయిదావేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా అంతకు ముందు రోజు నిర్వహించిన సమావేశం కూడా చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వంపై కాంగ్రెస్ నిందలు

- కమీషన్ల పేరుతో డ్రామాలు
- విచారణ పేరుతో మీడియాకు లీకులు
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), జూన్ 12: ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గత ప్రభుత్వాలపై ప్రస్తుత ప్రభుత్వం నిందలు వేస్తూ పబ్బం గడుపుతోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణలపై స్పందించిన ఆయన జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమీషన్ల పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారని గ్రహించి కమీషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకులు ఇస్తూ కాలం వెళ్లదీస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి పసలేని ఆరోపణలని తేలిపోతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నిలిపి వ్యవసాయానికి సాగునీరు అందించకుండా తప్పు చేస్తున్నారన్నారు. నాలుగు నెలలుగా సమయాన్ని వృథా చేసి ఇప్పుడు హడావిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. నీళ్లు, విద్యుత్ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలు మంచి నీళ్ల కోసం రోడ్లెక్కే పరిస్థితి కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల క్రితం ఉన్న దుస్థితి మళ్లీ ఇప్పుడు దాపురించిందన్నారు. పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, పత్తి విత్తనాల బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉందని, సరైన ఆధారాలు రాగానే త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తానన్నారు. ప్రభుత్వం చేతగానితనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మీడియాకు లీకులిచ్చి చెత్త, రోత రాతలు రాపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని కమీషన్లు వేసినా అభ్యంతరం లేదన్నారు. విచారణ పేరుతో రైతుల రుణమాఫీని దృష్టి మరల్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పుట్టా కిశోర్‌కుమార్, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, ఆకుల లవకుశ, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, ఎల్క హరీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని ఆందోళన



సూర్యాపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

సూర్యాపేట రూరల్, జూన్ 12 : డబుల్ బెడ్ రూం ఇళ్లకు ఎంపికైన తమకు ఇళ్లను అప్పగించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఫేజ్-2 వద్ద లబ్ధిదారులు చేపట్టారు. ఇళ్లను అప్పగించాలని కలెక్టర్‌ను కోరగా, రెండు రోజుల్లో అధికారులు పరిశీలించి, న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. ఆ మేరకు బుధవారం ఇళ్ల పట్టాలను తీసుకుని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్దకు లబ్ధిదారులు చేరుకున్నారు. 11 గంటలైనా అధికారులు రాకపోవడంతో అందరూ కలిసి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌తో పాటు వివిధ కారణాలతో ఎనిమిది నెలల నుంచి తమకు కేటాయించిన ఇళ్లను ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు గంటల పాటు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఆర్డీవో వేణుమాధవ్ హామీతో ఆందోళన విరమించారు.



జిల్లా కేంద్రంలో వాన

- ఈదురుగాలులతో 15 నిమిషాల పాటు ఏకధాటికి..
- చల్లబడిన వాతావరణం

10


యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

భువనగిరి అర్బన్, జూన్ 12 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో బుధవారం నిత్యకైంకర్యాలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకించి తులసీదళాలతో సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయ అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవ చేపట్టారు. సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్టలోనూ నిత్యకైంకర్యాలు కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 28,32,118 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



ఆలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00am
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

మల్లికార్జున - కూకట్‌పల్లి 8.00am	భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am	లక్ష్మీ క.మం 70ఎంఎం ఎ/సి - అల్వాల్
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am	భుజంగ 70 - జీడిమెట్ల 8.00am
శ్రీరాములు - మూసాపేట 8.00am	శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.40am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm	INOX జీఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am	INOX వెక్టెస్ సత్య - కావాడిగూడ 10.40pm
PVR ఎస్ఐనోమ - మల్లాపూర్ 4.20pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm	

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45

శ్రీలక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662


రేపే బ్రహ్మాండమైన విడుదల

యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్
ఇది పక్కా మీ సినిమా



AAVISHKAR MOVIES CREATIONS 7330891221

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.25pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.10pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.10am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.10am	సినిమాస్ - బాలానగర్ 11.00am
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm	సినిమాస్ - చందానగర్ 11.00am
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 10.20am
INOX వెక్టెస్ సత్య - కవాడిగూడ 2.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.35pm	

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15	శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తాక్కూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	సాయిరంగ 70 - మియాపూర్ 2.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70ఎంఎం - నాచారం 11.00,6.00	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 2.30,9.45	అలంకార్ 70 - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,9.15
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.30,6.30	రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,6.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.20,7.15,10.20	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35,7.30,10.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.50,7.40	టివోలి - సికింద్రాబాద్ 4.50,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.15,10.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,4.35,7.25,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.50,7.20	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.15,6.00,9.15
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.40,10.15	ఏషియన్ రాధిక - కాప్రా 1.40,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,4.30,7.45,10.45

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినిమాస్ - బాలానగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ - ముసారాంబాగ్	INOX జీఎస్ఎమ్ - మదీనగూడ	మంత్రామాల్ - అత్తాపూర్	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	సుధా - శాలిబండ	సినీటౌన్ - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట	PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్			జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	శ్రీరాములు 70 - మూసాపేట	జగదాంబ 70 - ఘట్‌కేసర్	శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట	తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శివశక్తి 70ఎంఎం - కాప్రా	విజేత 70 ఎ/సి - బోరబండ	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్	ఈశ్వర్ 70 - అత్తాపూర్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్	BR హైటెక్ - మాదాపూర్

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX జీఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఎస్ఐ నోమ - మల్లాపూర్	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణపద్మావతి 70 - కాచిగూడ	తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	విజేత 70 ఎ/సి - బోరబండ
తారాకరామ 70ఎంఎం - కాచిగూడ	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి	శ్రీరాములు 70 - మూసాపేట	సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR పివిఆర్ - ముసారాంబాగ్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	INOX జీఎస్ఎమ్ - మదీనగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అనుమానితుడికి దేహశుద్ధి

భువనగిరి రూరల్, జూన్ 12 : అనుమానాస్పదంగా గ్రామంలో తచ్చాడుతున్న వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీపురంలో బుధవారం జరిగింది. రూరల్ ఎస్‌ఐ వారణాసి సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అయ్యాడపు ఉపేందర్‌రెడ్డి ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న భువనగిరి పట్టణం అర్బన్‌కాలనీకి చెందిన మారోళ్ల మారప్పను గ్రామస్థులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఈ విషయమై రూరల్ పోలీసులకు సమాచారం అందడంతో మారప్పను పోలీసులుస్టేషన్‌కు తరలించి విచారించగా తాను మద్యం మత్తులో తిరుగుతుండగా కొంతమంది తనను అనుమానించి దాడి చేశారన్నారు. తాను పని కోసమే ఆ గ్రామానికి వెళ్లానని తెలిపినట్లు ఎస్‌ఐ తెలిపారు. తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు చెందిన వాడినని, 15 ఏళ్ల కిందట భువనగిరి పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన విజయలక్ష్మిని ప్రేమవివాహం చేసుకున్నానని తెలిపాడు. ఈ విషయమై భార్య విజయలక్ష్మికి సమాచారం ఇచ్చి ఆమెకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. గతంలో ఇతడిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని రూరల్ ఎస్‌ఐ తెలిపారు.

రైలుపట్టాల పక్కన గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మాడ్గులపల్లి, జూన్ 12: నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కుక్కడం-తిప్పర్తి గ్రామాల మధ్య రైలుపట్టాల పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్ పక్కన ఉన్న మృతదేహాన్ని సిబ్బంది గుర్తించి సమాచారం అందించారు. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ సాలకమ్మ తెలిపారు. మృతుడి సుమారు 45 ఏళ్ల ఉంటాడని, వ్యక్తి రన్నింగ్ ట్రైన్‌లో నుంచి జారి పడి మృతి చెంది ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని రైల్వే ఎస్‌ఐ సాలకమ్మ తెలిపారు.

ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఆలస్యం?

నీట్-2024పై రగడే కారణం!.. తెలంగాణలో 56 కాలేజీల్లో 8,515 ఎంబీబీఎస్ సీట్లు

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వైద్య విద్యకు సంబంధించి ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ ఈ ఏడాది ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. నీట్-2024పై దేశ వ్యాప్తంగా జరుగుతున్న రగడే ఇందుకు కారణం. నీట్ మార్కులపై ఇప్పటికే సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. నీట్-2024ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిల్‌ను కోర్టు తోసిపుచ్చింది. కానీ, నీట్ విషయంలో మరిన్ని కేసులు పడే అవకాశం ఉందని, విషయం అంత త్వరగా తేలేట్లుగా కనిపించడం లేదని జాతీయ వైద్య విద్య కమిషన్(ఎన్‌ఎంసీ) అధికారులు రాష్ట్ర వైద్య విద్య ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. మరోపక్క, దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, వాటిలోని సీట్ల వివరాలను ఎన్‌ఎంసీ తన వెబ్‌సైట్‌లో పెట్టింది. విద్యార్థులు ఆయా కళాశాలల్లోనే చేరాలనే పేర్కొంది. ఎన్‌ఎంసీ వెబ్‌సైట్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు కలిపి తెలంగాణలో 56 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో మొత్తం 8,515 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి.

కొత్త కాలేజీల సంగతేంటో?

రాష్ట్రం ప్రభుత్వం దరఖాస్తు చేసిన కొత్త వైద్య కళాశాలల అనుమతిపై ఎన్‌ఎంసీ ఏటూ తేల్చడం లేదు. అనుమతి ఇస్తారో ? ఇవ్వరో కూడా స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో కొత్త కళాశాలల్లో ఈ ఏడాది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం అనుమానంగానే ఉంది. గద్వాల, వరంగల్(నర్సంపేట్), యాదాద్రి, మేడ్చల్ (కుత్బుల్లాపూర్), నారాయణపేట్, ములుగు, మెదక్, రంగారెడ్డి(మహేశ్వరం) జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆగస్టు- సెప్టెంబరులో ఎన్‌ఎంసీకి దరఖాస్తు చేసింది. ఆయా కళాశాలలను వర్చువల్‌గా, స్వయంగా తనిఖీ చేసిన ఎన్‌ఎంసీ బృందాలు పలు లోపాలను ఎత్తి చూపి వాటిని సరిచేసుకోవాలని సూచించాయి. ఆ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లోపాలను సవరించింది. అయితే వైద్య కళాశాలలకు లెటర్ ఆఫ్ పర్మిషన్(ఎల్‌ఓపీ) ఇచ్చేముందు ఎన్‌ఎంసీ బృందాలు మరోమారు తనిఖీ చేస్తాయి. మరికొద్ది రోజుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఎన్‌ఎంసీ బృందాలు ఇప్పటిదాకా మళ్లీ తనిఖీలకు రాలేదు. నిజానికి, తాము ఎత్తిచూపిన లోపాలను సరి చేసుకున్నట్టు చూపించిన తర్వాత వాటికి సంతృప్తి చెందితేనే ఎన్‌ఎంసీ అనుమతి ఇస్తుంది. ఒకవేళ అనుమతి ఇవ్వకపోతే ప్రభుత్వం అప్పీలు చేసుకునే వీలుంటుంది. ప్రభుత్వ కళాశాల కాబట్టి సర్కారే గ్యారంటీగా ఉండి లోపాలను సవరించుకుంటామని లిఖితపూర్వక హామీనిస్తుంది. దాంతో ఎన్‌ఎంసీ అనుమతి మంజూరు చేస్తుంది. ఈ వ్యవహారానికి 20-30 రోజుల సమయం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. దీంతో త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరుతూ వైద్యవిద్య సంచాలకులు ఎన్‌ఎంసీకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎన్‌ఎంసీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. మరోపక్క, అనుమతుల విషయమై కొన్ని వైద్య కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి చర్చినట్టు సమాచారం.

గ్రూప్-1 మెయిన్స్ 7 రోజులు

(మొదటిపేజీ తరువాయి)

మీడియంలోనే రాయాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న సమయంలోనే ఏ మీడియంలో రాసేదీ తెలపాల్సి ఉంటుంది. ఒక పరీక్ష తెలుగులో, మరో పేపర్‌ను ఇంగ్లిష్‌లో రాయడానికి వీల్లేదు. అలా వేర్వేరు మాధ్యమాల్లో రాసినవారి పేపర్లను పరిగణనలోకి తీసుకోరు. రాష్ట్రంలో సుమారు 563 గ్రూపు-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను త్వరలోనే ప్రకటించనున్నారు. అందులో ఉత్తీర్ణులైనవారిని.. ఒక్కో పోస్టుకు 50 మంది అభ్యర్థుల చొప్పున మెయిన్ పరీక్షకు ఎంపిక చేయనున్నారు. మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచే అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేస్తారు. ఈ నియామకాల్లో ఏలాంటి ఇంటర్వ్యూలూ ఉండవు. మెయిన్ పరీక్షలకు సంబంధించిన వివరాలను కమిషన్ అధికారులు బుధవారం వెల్లడించారు. ఆ వివరాల ప్రకారం..

ఇదీ షెడ్యూలు

తేదీ	పేపర్
అక్టోబరు 21	జనరల్ ఇంగ్లిష్
అక్టోబరు 22	జనరల్ ఎస్సే (పేపర్-1)
అక్టోబరు 23	చరిత్ర, కల్చర్ అండ్ జాగ్రఫీ (పేపర్-2)
అక్టోబరు 24	ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం-గవర్నెన్స్ (పేపర్-3)
అక్టోబరు 25	ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ (పేపర్-4)
అక్టోబరు 26	సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ (పేపర్-5)
అక్టోబరు 27	తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ (పేపర్-6)

- పరీక్షల తొలిరోజు అయిన అక్టోబరు 21న క్వాలిఫైయింగ్ టెస్ట్ (జనరల్ ఇంగ్లిష్ పరీక్ష) నిర్వహించనున్నారు. అనంతరం ఇతర పేపర్ల పరీక్షలను నిర్వహిస్తారు. క్వాలిఫైయింగ్ టెస్ట్ కాకుండా మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.
- పరీక్షలన్నీ హైదరాబాద్, దాని చుట్టు పక్కల హెచ్‌ఎండీఏ పరిధిలోనే జరుగుతాయి.
- ప్రతిపేపర్‌లోనూ 150 మార్కులకు ప్రశ్నలుంటాయి.
- అభ్యర్థులు అన్ని పేపర్లూ రాయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పరీక్షకు గైర్హాజరైనా ఆ అభ్యర్థులు రాసిన ఇతర పేపర్లను పరిగణనలోకి తీసుకోరు.
- క్వాలిఫయింగ్ పరీక్షను 10వ తరగతి ప్రమాణాలతో నిర్వహిస్తారు. ఇతర పేపర్ల పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను ఇప్పటికే ప్రకటించారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ కీ విడుదల

ఈ నెల 9వ తేదీన నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కీని విడుదల చేశారు. గురువారం (13వ తేదీ) నుంచి 17వ తేదీ మధ్య ఈ కీ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. కీపై అభ్యంతరాలుంటే.. 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తెలపాల్సిందిగా అభ్యర్థులకు అధికారులు సూచించారు.

నేడు లాసెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): లాసెట్ ఫలితాలను ఈ నెల 13వ తేదీన విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. గురువారం సాయంత్రం 3.30 గంటలకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఈ ఫలితాలను ప్రకటించనున్నారు.

నేటి నుంచి రెండోదశ దోస్త్

డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించి 13వ తేదీ నుంచి రెండో దశ దోస్త్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. మొదటి దశలో సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 15వ తేదీలో ముగియనుంది. 14,15వ తేదీల్లో అభ్యర్థులు తమ వెబ్‌ఆప్షన్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఔటర్.. బంగారు బాతే!

వాహనాల రద్దీతో నెల నెలా పెరుగుతున్న ఆదాయం

- ఏప్రిల్‌లో రూ.60 కోట్లు..
- మే నెలలో 62.7 కోట్ల రాబడి



హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు.. ఆదాయ పరంగా బంగారు బాతు అన్నది స్పష్టమవుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ఆదాయం భారీగా పెరుగుతోంది. ప్రతి నెలా హెచ్‌ఎండీఏ అధికారులు ఊహించని స్థాయిలో రాబడి వస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డును లీజుకు ఇచ్చే సందర్భంలో ఓ ప్రైవేటు ఏజెన్సీ మదింపు చేసిన ఆదాయ అంచనాలన్నీ తలకిందులవుతున్నాయి. అప్పుడు.. ఏడాదికి 2శాతం నుంచి 3శాతం వరకు ఆదాయం పెరుగుతుందని అంచనాలు వేయగా, ప్రస్తుతం ఒక్కో నెలకే 4శాతానికి పైగా పెరుగుతోంది. టోల్ చార్జీలు పెంచకముందే ఆదాయం ఈ స్థాయిలో పెరుగుతుండడంతో.. చార్జీల పెంపుతో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఔటర్ ఆదాయంపై అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాలు అక్షరసత్యాలు అని నిరూపితమవుతున్నాయి. గతేడాది ఔటర్ రింగ్ రోడ్డును హెచ్‌ఎండీఏ గత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఏటేటా భారీ ఆదాయాన్ని సమకూర్చే ఔటర్‌ను చాలా తక్కువ బిడ్‌కు 30 ఏళ్లకు లీజుకివ్వడాన్ని ప్రస్తావిస్తూ.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతోపాటు ఔటర్‌పై ఏటా పెరిగే ఆదాయ, వ్యయాలను అంచనా వేసి చూపిస్తూ.. రాష్ట్రానికి బంగారు బాతు లాంటి ఔటర్‌ను ప్రైవేటుపరం చేయడాన్ని పేర్కొంటూ 'బంగారు బాతు.. బలి' అనే శీర్షికతో కథనం ప్రచురించింది. ఈ కథనాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతోపాటు అప్పటి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. విపక్షాలకు అస్త్రంగా మారాయి. ఆ కథనాలన్నీ ఇప్పుడు అక్షరసత్యాలుగా నిరూపితమవుతున్నాయి.

టోల్ చార్జీల పెంపుతో సంబంధం లేకుండానే

ఔటర్‌ను ప్రైవేటు సంస్థకు అప్పగించిన సందర్భంలో ఆదాయాన్ని మదింపు చేసిన ఏజెన్సీ.. ఏటా 2శాతం నుంచి 3శాతానికి అటు, ఇటుగా రాబడి పెరుగుతుందని అంచనాలు వేసింది. ముఖ్యంగా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్ల్యూపీఐ) ప్రకారం ఏటా టోల్ చార్జీల్లో చోటుచేసుకునే 4శాతం నుంచి 5శాతం పెంపుదల మేరకే ఆదాయం పెరుగుతుందని ఆ ఏజెన్సీ తేల్చింది. సాధారణంగా ఏప్రిల్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చే టోల్ చార్జీలతో ఆ ఆర్థిక సంవత్సరానికి ఆదాయం పెరుగుతుందని హెచ్‌ఎండీఏ అధికారులు కూడా అంచనాలు వేశారు. కానీ, ప్రస్తుతం టోల్ చార్జీలు పెంచకుండానే ప్రతి నెలా ఆదాయం పెరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.60.2 కోట్ల ఆదాయం రాగా, మే నెలలో రూ.62.7 కోట్లు వచ్చింది. అంటే దాదాపు రూ.2.5 కోట్లు పెరిగింది. ఒక్క నెలకే 4.2 శాతం పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల గతేడాది నుంచి కొనసాగుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ వాహనాల రద్దీ పెరుగుతుండడంతో ఆ మేరకు ఆదాయం పెరుగుతోంది. కాగా, డబ్ల్యూపీఐ ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ చార్జీలు ఏప్రిల్ 1 నుంచే పెరగాలి. కానీ, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పెంచకుండా నిలిపివేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగియడంతో టోల్ చార్జీలు పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. దాంతో ఈ చార్జీలు 4శాతం నుంచి 5శాతం మేర పెరిగాయి. ఇందుకు అనుగుణంగా ఆదాయం పెరుగుతుందని, వాహనాల రద్దీ ద్వారా వచ్చే ఆదాయం అదనంగా ఉంటుందని హెచ్‌ఎండీఏ- హెచ్‌జీసీఎల్‌కు చెందిన ఓ అధికారి తెలిపారు.

పనిచేసిన ఇంట్లోనే చోరీ

మిర్యాలగూడ, జూన్ 12 : నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో పని కోసం వచ్చిన కూలీలు ఇంటి యజమాని కళ్లు గప్పి నగదు, నగలు చోరీ చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి చోరీకి పాల్పడిన ఇరువురు మహిళలను అరెస్టు చేశారు. బుధవారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖరరాజు వివరాలు వెల్లడించారు. స్థానిక రవీంద్రనగర్‌కు చెందిన కంచర్ల ఊర్మిల తన ఇంట్లో ఎనిమిది తులాల బంగారు నగలు, రూ.85 వేల నగదు చోరీకి గురైనట్లు ఈ నెల 5వ తేదీన రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దొంగలు ఇంట్లోకి చొరబడినట్లు ఏఆధారం లభించకపోవడంతో రూరల్ సీఐ వీరబాబు, ఎస్‌ఐ నరేష్‌లు కేసును పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. విదేశాల నుంచి తన కుమారులు తిరిగి వస్తున్నందున ఇంటికి పెయింటింగ్ వేయించేందుకు బాధితురాలు మే 30వ తేదీన అడ్డా కూలీలను పిలిపించినట్లు గుర్తించారు. విచారణలో స్థానిక హౌజింగ్ బోర్డుకు చెందిన ఇరువురు మహిళా అడ్డా కూలీలు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారి నుంచి సుమారు రూ.6 లక్షల విలువైన నగలు, నగదును స్వాధీనం చేసుకుని బుధవారం ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

గుట్కా విక్రయాలపై ఉక్కుపాదం

గుట్కా విక్రయాలపై ఉక్కుపాదం మోపే దిశలో వన్‌టౌన్ సీఐ సుధాకర్, ఎస్‌ఐ నరేష్‌లు సిబ్బంది సహాయంతో దాడులు చేసి పట్టణంలో పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను నిల్వచేసిన ఇరువురు వ్యాపారులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖరరాజు తెలిపారు. మెయిన్‌బజార్‌కు చెందిన గోపారపు రాజు, సీతారాంపురం ప్రాంతానికి చెందిన ఆకుతోట నర్సింహలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.12.52 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుట్కా వ్యాపారుల అరెస్టులో కీలకంగా వ్యవహరించిన సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేస్తారని డీఎస్పీ తెలిపారు. గుట్కా వ్యాపారాలు నిర్వహించే వారు మానుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో వన్ టౌన్ పోలీసులు వెంకటేశ్వర్లు, నాగరాజ పాల్గొన్నారు.



దొంగతనం వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖరరాజు

తాటిచెట్లపై పిడుగులు



దామరచర్లలో ఎగిసి పడుతున్న మంటలు

దామరచర్ల / గుర్రంపోడు, జూన్ 12 : నల్లగొండ జిల్లా దామరచర్ల, గుర్రంపోడు మండలాల్లో తాటిచెట్లపై పిడుగులు పడ్డాయి. దామరచర్ల మండల కేంద్రంలోని వీర్లపాలెం రోడ్డులో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి భారీ శబ్ధంతో పొలాల్లోని ఎత్తులో ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడడంతో సుమారు 20 నిమిషాల పాటు మంటలు ఎగిసిపడ్డాయి. అదేవిధంగా గుర్రంపోడు మండలకేంద్రంలోని నల్లగొండ-దేవరకొండ ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి కురిసిన వర్షంలో మండలకేంద్రం శివారులోని శాంతినగర్ వద్ద తాటి చెట్టుపై పిడుగు పడి మంటలు పెద్దఎత్తున చెలరేగాయి. దీంతో ప్రధానరహదారిపై వెళ్తున్న వాహనదారులతో పాటు గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు.

నాటుసారా తయారు చేస్తే చర్యలు తప్పవు

కొండమల్లేపల్లి, జూన్ 12 : నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు తప్పవని నల్లగొండ దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు అన్నారు. దేవరకొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆంగోతుతండా, మంగ్యతండాలలో ప్రజలకు నాటుసారాతో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆంగోతుతండాలో నాటుసారా తయారీకి ఉపయోగించే 500 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసంచేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐలు వీరబాబు, మల్లేశ్, నరసింహా, సిబ్బంది వేణుగోపాల్‌రెడ్డి కృష్ణ, నాగరాజు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కోణంలోనే అవిశ్వాసం

- డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి



నల్లగొండ, జూన్ 12: తనపై రాజకీయ కోణంలో అవిశ్వాసం ప్రవేశపెట్టడం సమంజసం కాదని, ఈ అవిశ్వాసం వీగిపోవడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 25 ఏళ్ల వయస్సులోనే వంగపల్లి సింగిల్ విండో సొసైటీ నుంచి 400ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందానన్నారు. ఆరు పర్యాయాలు సొసైటీ చైర్మన్‌గా చేసి డబుల్ హ్యాట్రిక్ కొట్టానన్నారు. దివాళా తీసిన బ్యాంకును డీసీసీబీ చైర్మన్‌గా నాలుగున్నర ఏళ్లలోనే రూ.900కోట్ల నుంచి రూ.2400కోట్ల వరకు తీసుకవచ్చానన్నారు. దీని అంతటికి ప్రస్తుత పాలకవర్గ సభ్యులు, వైస్ చైర్మన్‌తో పాటు అధికారుల సహకారం కారణమన్నారు. మరో ఆరు నెలలోనే డీసీసీబీ రూ3వేల కోట్ల టర్నోవర్‌కు చేరుకుంటుందని, అందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని, డైరెక్టర్లు సహకరించాలని కోరారు.

డైరెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినందుకే అవిశ్వాసం



క్యాంప్ నుంచి వీడియో సందేశంలో డైరెక్టర్లు

ఒంటెద్దు పోకడలతో డైరెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాక అవినీతి, అక్రమాలకు పాల్పడినందునే తాము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయం నుంచి డైరెక్టర్లతో కలిసి సమావేశంలో మాట్లాడిన వీడియోను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేందర్‌రెడ్డి హుందాతనంతో ఉండకుండా ఎంసీ మీటింగ్‌లు, ఇతర సమావేశాలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వైఖరిని మార్చుకోకపోతే సహించేది లేదన్నారు. ఆత్మగౌరవం కోసం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన డైరెక్టర్లను ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



విక్రమ్(ఫైల్)

పెన్‌పహాడ్, జూన్ 12 : ఇసుక ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్‌లో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బుధవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దోసపహాడ్ గ్రామానికి చెందిన కారింగుల రమేష్ ట్రాక్టర్‌పై జంగాలకాలనీకి చెందిన కడవంచి రమేష్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్‌లో నిత్యం ఇసుక తరలిస్తుంటాడు. మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో దోసపహాడ్ మూసీనదిలో ఇసుకను లోడ్ చేసుకొని జంగాలకాలనీలో మూలమలుపు వద్ద ఆడుకుంటున్న పర్వతపు సైదులు-కోటమ్మ దంపతుల కుమారుడు విక్రమ్(10)ను అతివేగంగా ఢీకొట్టాడు. ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడ్డ బాలుడిని సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాలుడి మృతదేహం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు కుటుంబ సభ్యులుతెలిపారు.ఈ ఘటనపై బుధవారం సాయంత్రం వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.

బుజ్జాయిలను బడికి పంపుతూ..



నల్లగొండలో షూలేస్ సరిచేస్తూ ఒకరు, స్కూల్ వద్ద దింపుతూ మరొకరు, బాలుడి తలదువ్వుతూ ఇంకొకరు... వాహనాలపై తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు



ఉపాధిహామీ పనుల అవకతవకలపై విచారణ



తమ్మరంలో ఉపాధిహామీ అవకతవకలపై విచారణ నిర్వహిస్తున్న అధికారులు

మేళ్లచెర్వు, జూన్ 12: చింతలపాలెం మండలం తమ్మవరం గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో అవకతవకలపై అధికారులు బుధవారం గ్రామంలో విచారణ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామస్థులు మే 30వ తేదీన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తమ్మవరం గ్రామంలో బుధవారం తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో పవన్‌కుమార్ విచారణ నిర్వహించారు. ఉపాధి హామీ పనులకు రాని వారికి ఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్లు వేస్తున్నారని, 18 సంవత్సరాలు నిండని వారికి జాబ్ కార్డు సృష్టిస్తున్నారని ఆరోపణలపై విచారణ నిర్వహించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని వారు తెలిపారు.

సీత పబ్లిక్ స్కూల్‌కు గ్రామపంచాయతీ నోటీసులు

● *గ్రామపంచాయతీకి రూ.12లక్షల పన్ను బకాయిలు*

మేళ్లచెర్వు, జూన్ 12: అంజని సిమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే సీత పబ్లిక్ స్కూల్‌కు చింతలపాలెం గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసింది. అంజని సిమెంట్స్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో నిర్వహించే సీత పబ్లిక్ స్కూల్‌లో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అదనపు గదులు నిర్మించారని నోటీసులో పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాల కోసం 2012లో పాఠశాల యాజమాన్యం దరఖాస్తు చేసుకున్న కొలతల ప్రకారం కాకుండా నిర్మించారని తెలిపారు. 2012 నుంచి స్కూల్‌కు సంబంధించి గ్రామపంచాయతీకి పన్ను చెల్లించడం లేదని పేర్కొన్నారు. రూ.13.78లక్షల బకాయి ఉండగా, కేవలం రూ.1.60లక్షలు మాత్రమే చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా రూ.12.18లక్షలు చెల్లించాల్సి ఉందని చింతలపాలెం గ్రామ కార్యదర్శి ప్రవీణ్ నోటీసులో పేర్కొన్నారు. ఈ ప్రతులను కలెక్టర్‌కు పంపినట్లు తెలిపారు. ఈ విషయమై స్కూల్ ప్రిన్సిపాల్ థామస్‌ను వివరణ కోరగా తనకు పూర్తి సమాచారం తెలియదని తెలిపారు. కంపెనీ ప్రతినిధులను సంప్రదించేందుకు ప్రయత్నించినా వారు అందుబాటులోకి రాలేదు.

ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ వార్షికోత్సవం



పాత చిలుకూరులో బొడ్రాయి వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు

చిలుకూరు, జూన్ 12: మండలకేంద్రంలోని పాత చిలుకూరులో బుధవారం బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతలకు భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మఠంపల్లి: మండలంలోని పాత దొనబండతండాలో శీతలా పరమేశ్వరి (బొడ్రాయి), గ్రామ దేవతల వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి బొడ్రాయి, గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాధక్క జీవితం స్ఫూర్తిదాయకం



రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 12: సీపీఐ(ఎంఎల్)నాయకురాలు దివంగత రాధక్క(నిర్మల) జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో రాధక్క చిత్రపటానికి బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రాధక్క ఉద్యమ నిర్మాణంలో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. ప్రజా ఉద్యమకారుడు చంద్రపుల్లారెడ్డిని వివాహం చేసుకొని భర్తకు తగ్గ భార్యగా అనేక ఉద్యమాల్లో ముందున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య, సయ్యద్, పిడమర్తి లింగయ్య, వీరబాబు, పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పాలకవీడు, జూన్ 6: పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలోని ప్రేమ్‌సాగర్ ఇంట్లో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తును అరెస్టు చేసినట్లు పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేయగా ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 22,100 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిపై, ఇంటి యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



సూర్యాపేటలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



తుంగతుర్తి: విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేలు



నేరేడుచర్ల: విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

తుంగతుర్తి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు ఎస్ఎంసీ చైర్మన్లు కీలక పాత్ర వహించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. మండలంలోని అన్నారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ తాగునీరు కుళాయిలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ మధుసూదనరాజు, డీఈవో అశోక్, మండల విద్యాధికారి బోయిని లింగయ్య, డీపీఎం ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు గురువయ్య, నర్సయ్య, సీసీ యాదగిరి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: విద్యార్థులు చదువులో రాణించాలని ఆర్డీవో శ్రీనివాసులు కోరారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సంపత్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి, హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసుకుమార్, లక్ష్మీకాంత్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలారమేష్ అన్నారు. బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, ఎంఈవో సలీంషరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పాండురంగా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సుయాదవ్ అన్నారు. అర్వపల్లి ప్రాథమిక పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఎంపీడీవో సందీప్, ఎంఈవో బాలునాయక్, హెచ్ఎంలు నర్సయ్య, యాకలక్ష్మీ, దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సునీతరాంబాబు, ఎల్లయ్య, కృష్ణవేణి, వైవీరావు, బాలాజీ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్, కేజీబీవీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు జడ్పీటీసీ మామిడి అనిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాములు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీవో నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, మామిడి అంజయ్య, మంజుల పాల్గొన్నారు.

మద్దిరాల: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండలకేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపీవో రాజేష్, ఏపీవో షైసయ్య, ఎంపీటీసీ మార్త అనితకృష్ణమూర్తి, హెచ్ఎంలు వెంకన్న, యాదగిరి, పాల్గొన్నారు.

తిరుమలగిరి: తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు తెలిపారు. జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శాంతయ్య, కమిషనర్ రామదుర్గారెడ్డి, హెచ్ఎం దామెర శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై నరేష్, కౌన్సిలర్లు హన్మంతు, రేణుక, వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: మండలంలోని అమరవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీడీవో లావణ్య, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసు, బొప్పని విజయ్‌కుమార్, పురుషోత్తమ్, సోమశేఖర్, లింగయ్య, స్వరూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ శిరీష నాగేంద్రబాబులు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల: వేసవి సెలవుల అనంతరం బుధవారం ప్రారంభమైన పాఠశాలలోకి వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గేటు వద్ద నిలబడి విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంఈవో చత్రునాయక్‌లు పుస్తకాలు, దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, ఎంపీవో విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, ఏపీఎం నాగేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: జాన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎంపీపీ భూక్యాగోపాల్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీ, ఎంఈవో చత్రునాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల పరిధిలోని గోండ్రియాల ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ కృష్ణకుమారి పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఉషారాణి, హెచ్‌యంలు తల్లాడ శ్రీనివాసరావు, సుధాకర్, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్‌లు జెల్లా అరుణ, సువార్త, పాఠశాల ఉపాధ్యాయులు హమీద్, మల్లిఖార్జున్, రావెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించాలి



మఠంపల్లిలో మాట్లాడుతున్న దేవయ్యపటేల్

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 12: తెలంగాణలో మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యపటేల్ అన్నారు. మున్నూరు కాపు సంఘం రాజకీయ చైతన్యయాత్రలో భాగంగా పట్టణంలోని టౌన్‌హాల్‌లో బుధవారం హుజూర్‌నగర్ మండలం, పట్టణ, నేరేడుచర్ల మున్నూరుకాపు సంఘం ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. చట్టసభల్లో కాపుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పోరేటర్లుగా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లుగా రాణించాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, ధనుంజయనాయుడు, శ్రీనివాసరావు, కొట్టు బాబు, రాము, నాగేశ్వరరావు, గంధం శ్రీనివాసు, నాగసైదులు, వెంకటేశ్వరరావు, అశోక్, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రూ.2వేల కోట్లు కేటాయించాలి

మఠంపల్లి: మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లాలో రాజకీయ చైతన్య యాత్రలో భాగంగా మట్టపల్లిలోని మున్నూరు కాపు సంఘ నిత్యాన్నధాన సత్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలుగా, ఎంపీలు చట్టసభల్లో ఎన్నిక కావాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా, సర్పంచులుగా , వార్డు మెంబర్లుగా,కార్పొరేటర్లుగా, మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోలా నాగేశ్వరావు, రామిశెట్టి అప్పారావు, అచ్యుత్‌రావు, పాడి కాశయ్య, పోటు నాగేశ్వరావు, బాల వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, ఆకుల నాగేశ్వరావు, సీతయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి

అర్వపల్లి, జూన్ 12: జాజిరెడ్డిగూడెం మండలం ఉయ్యాలవాడ గ్రామ చెరువు సమీపంలో బుధవారం ప్రమాదవశాత్తు ఎల్‌డీ లైన్ విద్యుత్ తీగలకు రెండు గేదెలు తగిలి మృతిచెందాయి. కుంచమర్తి గ్రామానికి చెందిన మన్నె బిక్షంకు చెందిన రెండు గేదెలు మేత కోసం ఉయ్యాలవాడ గ్రామ సమీపంలోని విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో మృతిచెందాయి. గేదెల విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

లక్ష్మీనరసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, జూన్ 12: మట్టపల్లి లక్ష్మీనరసింహుని క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని భక్తుల ఆధ్వర్యంలో బుధవారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాసన అనంతరం స్వామివారికి మాంగళ్యధారణ తలంబ్రాలతో నిత్య కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.





జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

జిల్లాకేంద్రంలో వర్షం

సూర్యాపేటటౌన్, జూన్ 12: సూర్యాపేట జిల్లాకేంద్రంలో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో సుమారు 15 నిమిషాలు వర్షం కురిసింది. దీంతో వాతావరణం అంతా చల్లబడింది. జిల్లా కేంద్రంలో 0.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. పట్టణ వాతావరణం ఒక్కసారిగా మారింది.

గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం



వాటర్ ట్యాంకర్, ట్రాక్కు అందజేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు

మఠంపల్లి, జూన్ 12: తమ పరిశ్రమ పరిధిలోని గ్రామాలు, తండాల అభివృద్ధికి సహకరిస్తామని సాగర్ పరిశ్రమ డీజీఎం హరిదాసు అన్నారు. మఠంపల్లిలో తాగునీరు, పారిశుధ్య సమస్య పరిష్కారానికి ట్యాంకర్, ట్రాక్కును బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధి మోహన్‌రెడ్డి, కేఎస్ఎస్ మూర్తి, ఎంపీడీవో జానకిరాములు, ఎంపీవో అంజనేయులు, ఎంపీటీసీ ప్రభదాసు, నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, గాదె లూర్ధుమారెడ్డి, కొత్తపల్లి శౌరి, షేక్ జానిపాషా, మహేష్‌గౌడ్, హనుమంతు గౌడ్, వీరబాబు, వెంకటేశ్వర్లు, తుడి వెంకటరెడ్డి, కొండలు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్‌తోనే రాజకీయ చైతన్యం'

కోదాడ రూరల్, జూన్ 12: బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం నేర్పింది, సంక్షేమ పథకాలను ప్రారంభించింది ఎన్టీఆర్ అని డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సాతులూరి గురవయ్య, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, రమాదేవి, మట్టా కృష్ణారెడ్డి, గునుగుంట్ల శ్రీనివాసరెడ్డి, సోమపంగు బిక్షం, ఓరుగంటి రామకృష్ణ, వీర్ల లక్ష్మారెడ్డి, రాజుల లింగయ్య, కందరబోయిన శ్రీను, సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: ఏపీ సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణం స్వీకారం చేయడంతో తిరుమలగిరిలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలబిందెల మల్లయ్య, వలగాని సాయిలు, దుబ్బాక అశోక్, చిర్రబోయిన హన్మంతు దీన్‌దయాల్, వెంకట్‌రెడ్డి, కొండ సోమయ్య, మేడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


కులగణన చేపట్టాలి



ఎమ్మెల్యే సామేలుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి, జూన్ 12: కుల గణన చేసిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు తిరుమలగిరిలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, కులగణన జరిపేలా చూడాలని కోరారు. రిజర్వేషన్లు 42శాతం పెంచి, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగరి బ్రహ్మం, సుంకరి కిరణ్,గూడూరు వెంకన్న, మధు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



మునగాల రూరల్, జూన్ 12: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గల అనాథాశ్రమంలో బుధవారం దగ్గుబాటి కృష్ణవేణి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. అనాథలకు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి ఏసు, నాగరాణి, కీర్తన, శృతి తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా పథకం కింద రూ.15వేలు విడుదల చేయాలి'

నేరేడుచర్ల, జూన్ 12: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు రూ.15వేలు అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసాతో పాటు రైతు కూలీలకు కూడా ఏడాదికి రూ. 12వేలు అందించాలని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నందున మార్కెట్లోకి నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

భానుపురి, జూన్ 12: సూర్యాపేట జిల్లాకేంద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి శాంతినగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. జమ్మిగడ్డ, మిర్చియార్డు, ఎస్వీకళాశాల సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. శాంతినగర్‌లోని 33/11 సబ్‌స్టేషన్‌లో బ్రేక్‌డౌన్ సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాకేంద్రంతో పాటు పలు గ్రామాలకు సరఫరా నిలిచిపోవడంతో ఉక్కపోతకు వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు.

హుజూర్‌నగర్, జూన్ 12: పట్టణంలోని మట్టపల్లి బైపాస్ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ లైన్లు ఏర్పాటుచేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంప్రసాద్‌గౌడ్ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మట్టపల్లి బైపాస్‌రోడ్డు, రెడ్డిబజార్, అంబేద్కర్ కాలనీ, లక్కవరం రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలి'

నేరేడుచర్ల, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభమైనప్పటికి సమస్యలు తాండవిస్తున్నాయని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

మఠంపల్లి, జూన్ 12: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ఫీజు వసూలు చేయాలని ఎంఈవో పానుగోతు చత్రునాయక్ అన్నారు. పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఫీజు పేరుతో తల్లిదండ్రులు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.

సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తాం

తిరుమలగిరి, జూన్ 12: తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని మునిసిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. 1, 2వ వార్డుల్లో, కమిషనర్ రామదుర్గారెడ్డితో కలిపి బుధవారం పర్యటించారు. వార్డుల్లో అవసరమైన చోట్ల సీసీ, డ్రైనేజీల సమస్యలు గుర్తించామని, వెంటనే సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరేష్, భాస్కర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడి మృతికి సంతాపం

తిరుమలగిరి రూరల్, జూన్ 12: మండలంలోని తొండ గ్రామానికి చెందిన సీపీఎం మండల నాయకుడు పిండి బొందయ్య(80) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆయన మృతదేహంపై మండల సీపీఎం కార్యదర్శి జి. ఉప్పలయ్య, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. బొందయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు కడెం లింగయ్య, కదారి లింగయ్య, వెంకటయ్య, ఏసిరెడ్డి, యాదగిరి, భిక్షం, లక్ష్మయ్య ఉన్నారు.

